# పత్రికా ప్రకటన

ది.07.09.2018

కాకినాడ,

## కిశోరివికాసం - ॥ పై అవగాహనా కార్యక్రమం

ది. 07.09.2018వ తేదిన కిశోరి వికాసం - ॥ కార్యక్రమంపై స్థానిక జె.ఎన్.టి.యు, వైస్‌చాన్సలర్ గారి కాన్‌ఫరెన్స్ హాలునందు శ్రీ.సి.హెచ్.సత్తిబాబుగారు, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరు - ॥ వారి అధ్యక్షతన మరియు శ్రీయుత ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ. డి.సుఖజీవన్‌బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, వారి ఆద్వర్యంలో కిశోరి వికాసం - ॥ కార్యక్రమంపై జె.ఎన్.టి.యు యూనివర్సిటీ పరిధిలో గల అన్ని కాలేజి ప్రిన్సిపల్స్‌కి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిదిగా విచ్చేసిన శ్రీ.సి.హెచ్.సత్తిబాబుగారు, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరు - ॥ వారు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో కిశోరివికాసం - ॥ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం చాలా ప్రతిస్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని కావున దీనిని విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరు ఎవరియొక్క పరిదిలో వారు కృషిచేయాలని దీనిద్వారా జిల్లాలో ప్రతి ఒక్క బాల బాలికలకు కూడా వారివారి హక్కులు మరియు పరిరక్షణ అంశాలపై అవగాహన పొందేవిదంగా కృషిచేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

తదుపరి శ్రీయుత ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ. డి.సుఖజీవన్‌బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, వారు మాట్లాడుతూ కిశోరి వికాసం - ॥ ప్రోగ్రామ్ జిల్లాలో అన్ని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు పరిదిలో రిసోర్స్‌పర్సన్స్‌ని గుర్తించి ముందుగా వారికి ట్రైనింగ్ ఇచ్చి వారిద్వారా ప్రాజెక్టు స్థాయిలో గుర్తించిన యువతి& యువకులకు ట్రైనింగ్ ఇప్పించి వారిద్వారా అప్పర్ ప్రైమరి & హైస్కూల్సులో గల బాల బాలికలకు బాలల హక్కులు, చట్టాలు మరియు బాలలపరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించేవిదంగా చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీమతి.పి.మణెమ్మగారు, బాలల పరిరక్షణ అధికారి శ్రీ.సి.హెచ్.వెంకటరావుగారు, రిసోర్స్‌పర్సన్ ఎమ్. సాయి నిరుపమా, జె.ఎన్.టి.యు.రెక్టారు శ్రీ.పూర్ణానందం, ఎన్.ఎస్.ఎస్.కోఆర్డినేటర్ శ్రీ.శ్రీకుమార్, సి.డి.పి.ఒలు మరియు కాలేజ్ ప్రిన్సిపల్స్ పాల్గొనడం జరిగింది.

ప్రాజెక్టు డైరెక్టరు,

జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ,

తూర్పుగోదావరి జిల్లా, కాకినా